క్లుప్తంగా

సైన్స్ ప్రాధాన్యతను తెలుసుకోవాలి

సంతనూతలపాడు: స్థానిక సుందరయ్య భవన్‌లో ఐద్వా, జేవీవీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రకాశం బాలోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం నాలుగోరోజు నిత్య జీవితంలో సైన్స్ ఉపయోగాలు, మూఢనమ్మకాలు, శాస్త్రీయ ఆలోచన అనే అంశంపై అవగాహన కల్పించారు. జేవీవీ నాయకుడు నల్లూరి వెంకట నరసింహం పాల్గొని సైన్స్ పాఠాన్ని బోధించారు. సైన్స్ ప్రాధాన్యతను అందరూ తెలుసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఐద్వా మండల కార్యదర్శి ఎన్.మాలతి, విద్యార్థులు పాల్గొన్నారు.

ఘనంగా నర్సింగ్ డే



వేడుకల్లో పాల్గొన్న డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, ఆస్పత్రి సిబ్బంది

చీమకుర్తి: స్థానిక ప్రభుత్వాస్పత్రిలో సోమవారం నర్సింగ్ డే వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ వేణుగోపాల్‌రెడ్డి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఫ్లోరెన్స్ నైటింగేల్ జయంతి సందర్భంగా నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో ముందుగా నైటింగేల్ చిత్రపటానికి పూలమాలలతో శ్రద్ధాంజలి ఘటించారు. నైటింగేల్ ప్రాధాన్యతను వివరించారు. ఆస్పత్రికి చెందిన డాక్టర్లు, నర్సులు, సిబ్బంది పాల్గొన్నారు.

క్విస్‌లో స్టార్టప్, ఐపీ మేనేజ్‌మెంట్‌పై వర్క్‌షాప్



వర్క్‌షాపులో విద్యార్థులు

ఒంగోలు సిటీ: ఒంగోలులోని క్విస్ ఇంజినీరింగ్ కళాశాలలో స్టార్టప్‌లు, ఐపీ మేనేజ్‌మెంట్ అంశంపై సోమవారం వర్క్ షాప్ నిర్వహించారు. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ డిపార్ట్‌మెంట్ విద్యార్థులు వర్క్‌షాప్‌లో పాల్గొని వివిధ అంశాలపై శిక్షణ పొందారు. ఎస్‌ఐటీఏపీలో ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగం అసిస్టెంట్ ప్రొఫెసర్ వి.సందీప్ వర్క్‌షాప్‌లో వివిధ అంశాల గురించి వివరించారు. విద్యార్థులు తమ విభాగాల్లో నిష్ణాతులయ్యేందుకు వర్క్ షాప్స్ ఎంతగానో ఉపయోగపడతాయని క్విస్ విద్యాసంస్థల అధినేత డాక్టర్ నిడమానూరి సూర్య కల్యాణ్ చక్రవర్తి, ఎగ్జిక్యూటివ్ వైస్ చైర్మన్ డాక్టర్ గాయత్రి అన్నారు. కార్యక్రమాన్ని ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ఇంజినీరింగ్ విభాగాధిపతి డాక్టర్ మౌళిచంద్ర, కో ఆర్డినేటర్ డి.శివనాగరాజు, ఐఐసీ కో ఆర్డినేటర్ డాక్టర్ బి.ధరణి పర్యవేక్షించారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు వర్క్ షాప్‌లో పాల్గొన్ని అనేక కొత్త అంశాలు నేర్చుకున్నారు.

75 శాతం హాజరు తప్పనిసరి



మాట్లాడుతున్న ఎంపీడీవో సురేష్‌బాబు

సంతనూతలపాడు: కుట్టుమిషన్‌పై శిక్షణ కార్యక్రమానికి 75 శాతం హాజరు ఉంటేనే ఉచితంగా కుట్టుమిషన్లు పంపిణీ చేయనున్నట్టు ఎంపీడీవో డి.సురేష్‌బాబు తెలిపారు. స్థానిక మండల పరిషత్ కార్యాలయ ఆవరణలో మండల నూతన ఎన్ఆర్‌ఈజీఎస్ కార్యాలయం ప్రాంగణంలో ఉచిత కుట్టుమిషన్ శిక్షణ కేంద్రాన్ని సోమవారం ఆయన పరిశీలించి మాట్లాడారు. మండల స్థాయిలో బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో మహిళలకు నిర్వహిస్తున్న ఈ కుట్టుమిషన్ శిక్షణ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. శిక్షణ అనంతరం బీసీ కార్పొరేషన్ ఆధ్వర్యంలో రుణాలు కూడా మంజూరు చేయనున్నట్టు ఎంపీడీవో తెలిపారు. కార్యక్రమానికి రిసోర్స్ పర్సన్లుగా కే లత వ్యవహరించారు.

దేవదాయ శాఖ కార్యాలయం ప్రారంభం



దేవదాయ శాఖ కార్యాలయాన్ని ప్రారంభిస్తున్న మంత్రులు ఆనం, స్వామి

ఒంగోలు మెట్రో: జిల్లా దేవదాయ శాఖ అధికారి నూతన భవనాన్ని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి సోమవారం ఉదయం ప్రారంభించారు. కోటి రూపాయల ఖర్చుతో నూతన భవనం నిర్మించినట్లు అధికారులు తెలిపారు. దేవదాయ శాఖకు సంబంధించి సొంత భవనాలు ప్రతి జిల్లాలో ఉండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నిర్ణయం తీసుకున్నట్లు మంత్రి ఆనం తెలిపారు.



విద్యుత్ దీపాలంకరణలో ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం (ఫైల్)



దేవస్థాన ప్రాంగణంలో ఉన్న భక్తులు (ఫైల్)

ప్రసన్నాంజనేయా.. పాహిమాం

- కూనంనేనివారిపాలెంలో రేపు దేవస్థాన వార్షికోత్సవ తిరునాళ్లు
- ఘనంగా నిర్వహించేందుకు భారీగా ఏర్పాట్లు
- విద్యుత్ దీపాలతో ముస్తాబైన దేవస్థానం

చీమకుర్తి రూరల్: మండలంలోని కూనంనేనివారిపాలెం గ్రామంలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం 24వ వార్షికోత్సవాన్ని ఈ నెల 14వ తేదీ ఘనంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశారు. ఈ ఆలయాన్ని నిర్మించేందుకు 1998వ సంవత్సరంలో శంకుస్థాపన చేశారు. ఆనాటి దేవదాయ శాఖామంత్రి దామచర్ల ఆంజనేయులు గర్భగుడి నిర్మాణానికి రూ.9.70 లక్షలు, రాజగోపురం నిర్మాణానికి రూ.7.25 లక్షలను దేవదాయశాఖ నుంచి మంజూరు చేయగా, వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు, దర్శి ఎమ్మెల్యే బూచేపల్లి కుటుంబం, శిద్దా కుటుంబం, గ్రామ నాయకుడు పుట్టా బ్రహ్మయ్య, రాజకీయ నాయకులు, పారిశ్రామికవేత్తల కృషితో ఆలయ నిర్మాణం పూర్తయింది. 2001 మే 14వ తేదీ విగ్రహ ప్రతిష్ఠ చేశారు. అప్పటి నుంచి ఏటా మే 14వ తేదీ అత్యంత వైభవంగా శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థాన ప్రాంగణంలో వార్షికోత్సవ తిరునాళ్లు నిర్వహిస్తున్నారు. భారీగా భక్తులతో పాటు పలువురు ప్రముఖులు సైతం పాల్గొని పూజలు చేయనున్నారు.

స్థల ప్రాధాన్యత...

150 సంవత్సరాల పూర్వమే ఈ దేవస్థానం ఉన్న ప్రాంతంలో పురాతన రాతి దిమ్మెలతో నిర్మించిన



ప్రత్యేక అలంకరణలో ప్రసన్నాంజనేయస్వామి మూలవిరాట్ (ఫైల్)

చిన్న గుడిలో శ్రీ ప్రసన్నాంజనేయస్వామి విగ్రహం ఉండేది. ఆనాటి కాలంలోనే పాదచారుల దాహార్తి తీర్చేందుకు దేవస్థాన ప్రాంగణంలో ఒక గిలక బావి తవ్వించినట్లు గ్రామస్తులు తెలిపారు.

ప్రత్యేక పూజా కార్యక్రమాలు...

శ్రీ ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం ప్రాంగణంలో వార్షికోత్సవం రోజు ఉదయం 4 గంటల నుంచి సాయంత్రం వరకు స్వామి వారికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరుగుతాయని అర్చకులు తెలు



ప్రసన్నాంజనేయస్వామి దేవస్థానం రాజగోపురం (ఫైల్)

పారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తారన్నారు. తీర్థప్రసాదాలు అందించారు.

సాంస్కృతిక కార్యక్రమాలు...

విద్యుత్ ప్రభలు ఏర్పాటు చేసి వాటిపై సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించనున్నారు. వైఎస్సార్ సీపీ 1, టీడీపీ 1, సీపీఎం, జనసేన పాటకచేరి వంటి సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు నిర్వాహకులు తెలిపారు.

బౌద్ధంతోనే దేశాభివృద్ధి సాధ్యం

ఒంగోలు టౌన్: బౌద్ధాన్ని స్వీకరించిన ప్రపంచంలోని అనేక దేశాలు శరవేగంగా అభివృద్ధి చెందుతున్నాయని, భారతదేశం కూడా బౌద్ధమార్గంలో పయనించాల్సిన అవసరం ఉందని మాతా శిశు సంక్షేమ శాఖ రిటైర్డ్ అడిషనల్ డైరెక్టర్ కరణం రాఘవరావు చెప్పారు. సోమవారం స్థానిక నిర్మల పార్కు వద్ద బౌద్ధ ధర్మ ప్రచార కేంద్రం ఆధ్వర్యంలో బుద్ధ జయంతిని ఘనంగా నిర్వహించారు. వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకొని లాయరుపేట నుంచి నిర్మల పార్కు వరకు పాదయాత్ర చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతీయులు కులతత్వాన్ని, మూఢ నమ్మకాలను వీడాలని పిలుపునిచ్చారు. ఏఆర్ అడిషనల్ ఎస్పీ అశోక్ బాబు మాట్లాడుతూ బౌద్ధ పంచశీల సూత్రాలతో సమాజంలో నేర ప్రవృత్తి తగ్గించవచ్చని చెప్పారు. ప్రతి ఒక్కరూ బౌద్ధ పంచశీల సూత్రాలు పాటించాలని పిలుపునిచ్చారు. ప్రపంచ శాంతికి బౌద్ధ ధర్మమే శరణ్యమన్నారు. ప్రభుత్వ వైద్య కళాశాల ప్రొఫెసర్



పాదయాత్ర చేస్తున్న బౌద్ధ ధర్మ ప్రచార కేంద్రం ప్రతినిధులు

డాక్టర్ సుధాకర్‌బాబు మాట్లాడుతూ బౌద్ధ ధర్మాన్ని ప్రజలు ఆచరిస్తే అసమానతలు లేని జ్ఞానవంతమైన భారత దేశం ఆవిష్కృతమవుతుందని చెప్పారు. ఎస్జీఓ నాయకులు మాధవి, కృష్ణవేణి, చుండూరి రంగారావు, సుధీర్‌బాబు, భీమవరపు సుబ్బారావు, టి.వెంకటస్వామి, డి.సుందరం, రంగారెడ్డి, పి.మోహనరావు, పి.సత్యం, జి.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు ప్రారంభం

మద్దిపాడు: స్థానిక కడియాల యానాదయ్య ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ సప్లిమెంటరీ పరీక్షలు సోమవారం ప్రారంభమయ్యాయి. ఉదయం మొదటి సంవత్సరం పరీక్షకు 13 మందికి గానూ 10 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం రెండో సంవత్సరం పరీక్షకు ఐదుగురు విద్యార్థులకు గానూ ఇద్దరు మాత్రమే హాజరయ్యారు.

మహిళా ఇంజినీరింగ్ కళాశాల ప్రారంభం



ఇంజినీరింగ్ కళాశాల ప్రారంభంలో ప్రజాప్రతినిధులు

ఒంగోలు సిటీ: శ్రీ హర్షిణి విద్యా సంస్థల అధినేత గోరంట్ల రవికుమార్ ఆధ్వర్యంలో ఒంగోలుకు సమీపంలోని ఏడుగుండ్లపాడు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన శ్రీ హర్షిణి మహిళా ఇంజినీరింగ్ కళాశాలను మంత్రులు గొట్టిపాటి రవికుమార్, డాక్టర్ డోలా బాలవీరాంజనేయస్వామి సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో విద్యుత్ శాఖ మంత్రి గొట్టిపాటి రవికుమార్ మాట్లాడుతూ శ్రీ హర్షిణి మహిళా ఇంజినీరింగ్ కళాశాల రాష్ట్రంలోనే నంబర్ వన్ స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. వైఎస్సార్ సీపీ ఒంగోలు ఇన్‌చార్జి చుండూరు రవిబాబు, ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్, సంతనూతలపాడు ఎమ్మెల్యే బీఎన్ విజయ్‌కుమార్, మార్కాపురం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి, ఏపీ మారిటైమ్ బోర్డ్ కార్పొరేషన్ చైర్మన్ దామచర్ల సత్య, ఏపీ టూరిజం డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ నూకసాని బాలాజీ, నగర మేయర్ గంగాడ సుజాత మాట్లాడారు. తొలుత ఒంగోలు ఎంపీ మాగుంట శ్రీనివాసులురెడ్డి హాజరై గోరంట్ల రవికుమార్‌ను అభినందించారు. ఈ సందర్భంగా పలువురు రవికుమార్ దంపతులను అభినందించారు. శ్రీ హర్షిణి విద్యాసంస్థల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ గోరంట్ల కవిత, డైరెక్టర్లు డాక్టర్ గోరంట్ల హర్షిణి, గోరంట్ల వెంకట హర్షిత, విద్యాసంస్థల డీన్ దాది ఆంజనేయులు, ప్రిన్సిపాళ్లు, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

మలేషియా యూనివర్సిటీతో పేస్ ఎంఓయూ

ఒంగోలు సిటీ: మలేషియా ప్రభుత్వ యూనివర్సిటీతో పేస్ ఇంజినీరింగ్ కళాశాల అవగాహన ఒప్పందాన్ని కుదుర్చుకున్నట్లు సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్ పేర్కొన్నారు. స్థానిక కళాశాల ఆవరణలో సోమవారం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మద్దిశెట్టి శ్రీధర్ మాట్లాడుతూ పేస్ ఇంజినీరింగ్ కళాశాల 17 సంవత్సరాలు పూర్తి చేసుకుని 18వ వసంతంలోకి అడుగు పెట్టిందన్నారు. సుదూర ప్రయాణంలో విద్యార్థులకు క్వాలిటీ టీచింగ్, ప్లేస్మెంట్స్‌తో పాటు వివిధ రకాల కార్యక్రమాల ద్వారా విద్యార్థులను ఉన్నత స్థాయిలో నిలబెట్టేందుకు శక్తి వంచనా లేకుండా పనిచేస్తోందని తెలిపారు. విద్యార్థులకు అత్యుత్తమ విద్య, అత్యుత్తమ టెక్నాలజీ అందించేందుకు మలేషియా ప్రభుత్వ యూనివర్సిటీతో పేస్ ఇంజినీరింగ్ కళాశాల ఈ నెల 5వ తేదీన ఎంఓయూ యూనివర్సిటీ టెక్నికల్ మలేషియా వైస్ చాన్సలర్ డాక్టర్ మసిలా



మాట్లాడుతున్న కరస్పాండెంట్ మద్దిశెట్టి శ్రీధర్

బింటి కమల్ రుద్దీన్, ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ అండ్ సైబర్ సెక్యూరిటీ డీన్ డాక్టర్ మహ్మద్ ఆఫీజ్ ఫజిలీ బిన్, కో ఆర్డినేటర్, సీనియర్ లెక్చరర్ డాక్టర్ వారుసియా యస్సిన్‌లతో చేసుకున్నట్లు తెలిపారు. ప్రిన్సిపాల్ డాక్టర్ జీవీకే మూర్తి, డీన్ ఆఫ్ స్టూడెంట్ అఫైర్స్ డాక్టర్ ఆర్.వీరాంజనేయులు, డీన్ ఆఫ్ ట్రైనింగ్ అండ్ ప్లేస్మెంట్స్ కె.రూప అక్కేష్, డీన్ ఆఫ్ అకడమిక్స్ డాక్టర్ సీవీ సుబ్బారావు పాల్గొన్నారు.

బీజేపీ పాలనలో కార్మికుల హక్కుల అణచివేత

ఒంగోలు టౌన్: కేంద్రంలో బీజేపీ అధికారంలోకి వచ్చిన తర్వాత దేశంలోని కార్మికుల హక్కులను అణిచివేయడం ఎక్కువైందని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు గుజ్జుల ఈశ్వరయ్య విమర్శించారు. సోమవారం స్థానిక మల్లయ్య లింగం భవనంలో జరిగిన జిల్లా కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్మికులు పోరాడి సాధించుకున్న హక్కులను, చట్టాలను నిర్వీర్యం చేసి 4 లేబర్ కోడ్లను తీసుకొచ్చిందని తెలిపారు. కార్మికుల శ్రమ శక్తిని దోచుకొని వారిని మరింత బానిలుగా మార్చేందుకు లేబర్ కోడ్లు ఉపకరిస్తాయన్నారు. దీంతో కార్మికులు కనీసం సంఘాన్ని కూడా ఏర్పాటు చేసుకోలేని దుస్థితి ఏర్పడుతుందన్నారు. బీజేపీ ప్రభుత్వం నల్ల వ్యవసాయ చట్టాలను రద్దు చేస్తూ లిఖిత పూర్వకంగా ఇచ్చిన హామీని కూడా అమలు చేయకుండా దగా చేస్తోందని ధ్వజమెత్తారు. పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక రైతులు ఆత్మహత్యలకు పాల్పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో దశాబ్దాల



సీపీఐ జిల్లా సమావేశంలో మాట్లాడుతున్న గుజ్జుల ఈశ్వరయ్య

తరబడి పేరుకుపోయిన కార్మికులు, కర్షకుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ ఈ నెల 20వ తేదీన చేపట్టిన దేశవ్యాప్త సమ్మెను విజయవంతం చేయాలని ఈశ్వరయ్య పిలుపునిచ్చారు. సమ్మెకు సీపీఐ సంపూర్ణ మద్దతు తెలియజేస్తోందన్నారు. సమావేశంలో సీపీఐ జిల్లా కార్యదర్శి ఎంఎల్ నారాయణ, రైతు సంఘాల నేత కె.వీరారెడ్డి పాల్గొన్నారు.

మూగజీవాలకు నీటితొట్లు ఏర్పాటు

ఒంగోలు మెట్రో: మూగజీవాల దాహార్తి తీర్చేందుకు నీటితొట్లు సీజర్ రెస్క్యూ అండ్ కేర్ ఎన్జీవో ఆధ్వర్యంలో భవానీ నమకాల (యూఎస్ఏ) ఆర్థిక సహకారంతో ఒంగోలులోని హౌసింగ్ బోర్డులో ఏర్పాటు చేశారు. ప్రముఖ జంతు ప్రేమికుడు జగన్నాథం విష్ణువర్ధన్ ఆధ్వర్యంలో ముఖ్యఅతిథిగా రవిప్రియా మాల్ అధినేత రవిశంకర్ హాజరై సోమవారం నీటితొట్లు ప్రారంభించారు. మహిళా నాయకురాలు తేళ్ల అరుణ నిర్వాహకులను అభినందించారు. హెల్ప్ ఫర్ యానిమల్స్ సొసైటీ అధ్యక్షుడు అరుణ సికిందర్, జంతు ప్రేమికురాలు బిందు, మహిళాభ్యుదయ సమితి కోశాధికారి బీరం అరుణ, హరిశంకర్, ప్రభుకుమారి, ఈశ్వర్ పాల్గొన్నారు.



నీటితొట్లు ప్రారంభిస్తున్న రవిశంకర్



మాయలపై అవగాహన కల్పిస్తున్న రామన్

మాయలు, మంత్రాలు లేవు

ఒంగోలు టౌన్: మాయలు, మంత్రాలు అనేవి కేవలం కట్టుకథలు మాత్రమేనని, వాటిని నమ్మవద్దని మెజీషియన్ రామన్ చెప్పారు. సోమవారం స్థానిక ఎల్బీజీ భవనంలో సమ్మర్ క్యాంపు నిర్వహించారు. మాయలు మంత్రాల పేరుతో కొందరు మోసగాళ్లు అమాయ ప్రజలను మోసాలు చేస్తుంటారని తెలిపారు. వాటిని ఎలా గుర్తించాలో సవివరంగా వివరించారు. సైన్స్ టెక్నిక్కులు నేర్చుకొని వాటిని మాయలుగా ప్రచారం చేస్తున్నారని, అలాంటి వారి గుట్టురట్టు చేయాల్సిన అవసరం ఉందన్నారు. మోసగాళ్ల బారిన పడకుండా ప్రజలను అప్రమత్తం చేయాల్సిన అవసరం ఉందన్నారు. రామన్ ప్రదర్శించిన మ్యాజిక్కులు చూసి చిన్నారులు అబ్బురపడ్డారు. అనంతరం చిన్నారులకు ఆటలు, పాటలు, మెమరీ టెక్నిక్కులు నేర్పించారు. సమ్మర్ క్యాంపులో వీరాస్వామి, సీహెచ్ వినోద్, అబ్దుల్ మాలిక్ పాల్గొన్నారు.

ప్రజలను మోసం చేసిన కూటమి ప్రభుత్వం



వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో చుండూరు రవిబాబు

- వైఎస్సార్ సీపీ ఒంగోలు ఇన్‌చార్జి చుండూరు రవిబాబు

ఒంగోలు సిటీ: సూపర్‌సిక్స్ పథకాలు అమలు చేయకుండా ప్రజలను నిట్టనిలువునా కూటమి ప్రభుత్వం మోసం చేసిందని వైఎస్సార్ సీపీ ఒంగోలు నియోజకవర్గ ఇన్‌చార్జి చుండూరు రవిబాబు అన్నారు. ఆదివారం రాత్రి 31వ డివిజన్‌లో వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలతో ఆయన సమావేశమయ్యారు. ఈ సందర్భంగా చుండూరు రవిబాబు మాట్లాడుతూ వైఎస్సార్ సీపీ నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో కలిసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. డివిజన్లలో సమస్యలను నాయకులు, కార్యకర్తలు తన దృష్టికి తీసుకురావాలని, వాటి పరిష్కారం కోసం కృషి చేస్తానన్నారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చినప్పటి నుంచి అక్రమ కేసుల పెడుతూ భయ భ్రాంతులకు గురిచేస్తోందని విమర్శించారు. ప్రతి ఒక్క కార్యకర్త సమన్వయంతో మెలిగి వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ గెలుపు కోసం కృషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం చుండూరు రవిబాబు, ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకరరావులను శాలువాతో సన్మానించి పుష్పగుచ్ఛం అందజేసి అభినందనలు తెలిపారు. అనంతరం ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఒంగోలు నగర అధ్యక్షుడు కఠారి శంకరరావు, జిల్లా లీగల్ సెల్ అధ్యక్షుడు నగరికంటి శ్రీనివాసరావు, డివిజన్ అధ్యక్షుడు తమ్ములూరి రమేష్‌బాబు, వైఎస్సార్ సీపీ నాయకులు పాలడుగు రాజీవ్, చిన్నా, దాసరి కరుణాకర్, ఖాన్, దేవా, శ్రీకాంత్, పులుసు సురేష్, మేరీకుమారి, రమణమ్మ, బడుగు ఇందిర, వాణి, ప్రసన్న, కల్పన, దివ్య, సుశీల, మరియమ్మ, సుజాత, కిరణ్మయి, కుమారి, సరోజిని, ఆదిలక్ష్మి, విజయ్, వినయ్, చిరంజీవి, శంకర్, కోటయ్య, దాసు, నాగరాజు, శ్రీను, వెంకటరావు, శిఖామణి, సాగర్, బ్రహ్మయ్య, రవికుమార్, పౌలు, పేతురు, వీరయ్య పాల్గొన్నారు.

పోలీసు స్పందనకు 50 ఫిర్యాదులు

ఒంగోలు టౌన్: జిల్లా పోలీసు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన ప్రజా సమస్యల పరిష్కార వేదికకు జిల్లా నలుమూలల నుంచి 50 ఫిర్యాదులు వచ్చాయి. అడిషనల్ ఎస్పీ (అడ్మిన్) కె.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఫిర్యాదులు స్వీకరించారు. ఫిర్యాదుదారులతో నేరుగా మాట్లాడి సమస్య పూర్వాపరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయా సమస్యలపై సంబంధిత పోలీసు అధికారులకు ఫోన్ చేసి మాట్లాడారు. చట్టప్రకారం విచారణ జరిపి సత్వరమే సమస్యలు పరిష్కరిస్తామని బాధితులకు భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మహిళా పోలీసు స్టేషన్ డీఎస్పీ రమణ కుమార్, ట్రాఫిక్ సీఐ పాండురంగారావు, సీసీఎస్ సీఐ జగదీష్, ఎస్సీ, ఎస్టీ సెల్ ఇన్‌స్పెక్టర్ దుర్గాప్రసాద్, డీటీసీ ఇన్‌స్పెక్టర్ షమీవుల్లా, ప్రజా సమస్యల పరిష్కార వేదిక ఎస్సై షేక్ రజియా సుల్తానా పాల్గొన్నారు.

దివ్యాంగులకు ఉపకరణాల పంపిణీ

ఒంగోలు సబర్బన్: దివ్యాంగులకు ఉపకరణాలను జిల్లా ఇన్‌చార్జి మంత్రి ఆనం రామనారాయణరెడ్డి స్థానిక ప్రకాశం భవన్‌లో సోమవారం పంపిణీ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి డోలా బాల వీరాంజనేయ స్వామి, కలెక్టర్ తమీమ్ అన్సారియాతో పాటు ఎమ్మెల్యేలు, జిల్లా అధికారులు పాల్గొన్నారు.



ఉపకరణాలు పంపిణీ చేస్తున్న మంత్రులు

వైభవంగా వీరబ్రహ్మేంద్రస్వామి కళ్యాణం

నాగులుప్పలపాడు: మండల కేంద్రంలోని శ్రీ మద్విరాట్ పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో వారం రోజులుగా నిర్వహిస్తున్న 61వ ఆరాధన మహోత్సవాలలో భాగంగా సోమవారం స్వామివారి కళ్యాణాన్ని వైభవంగా నిర్వహించారు. పీటలమీద మట్టుపల్లి సురేష్‌బాబు, చంద్రిక దంపతులు, పెంట్యాల గిరిబాబు, మహాలక్ష్మి దంపతులు కూర్చుని ఉభయదాతలుగా వ్యవహరించారు. ప్రధాన అర్చకుడు కొండపి మహేష్‌బాబు స్వామివారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వహించారు.



స్వామివారి కళ్యాణం నిర్వహిస్తున్న అర్చకులు


సాయంత్రం నిర్వహించిన రథోత్సవంలో గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదాలు అందుకున్నారు.

నూరుశాతం రుణాల రికవరీకి నడుం బిగించండి

సంతనూతలపాడు: వెలుగు శాఖకు సంబంధించి సీఐఎఫ్, శ్రీనిధి, ఉన్నతి తదితర రుణాలను వంద శాతం రికవరీ చేసేందుకు వీవోఏలు నడుం బిగించాలని మండల వెలుగు ఏపీఎం టి.బాబూరావు సూచించారు. సంతనూతలపాడులోని వెలుగు కార్యాలయంలో సోమవారం నిర్వహించిన వీవోఏల మండల సమీక్ష సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడారు. మైక్రో క్రెడిట్ సంస్థల బారిన పడకుండా ఎస్‌హెచ్‌జీ సభ్యులకు అవసరమైన రుణాలను సకాలంలో వీవోఏలు ఇప్పించాలని తెలిపారు. మైక్రో సంస్థలపై ఫిర్యాదులు చేయాలని ఏపీఎం బాబూరావు అన్నారు. సమగ్ర జీవనోపాధుల ప్రణాళికకు సంబంధించి పక్కాగా నమోదు చేయాలని ఎంపీడీవో సురేష్‌బాబు వెల్లడించారు. కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాలు పి.మేరీమ్మ, సీసీలు, వీవోఏలు పాల్గొన్నారు.

మత్స్యకార యువకులకు వాలీబాల్ టోర్నమెంట్

కొత్తపట్నం: కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ (మెరైన్) ఆధ్వర్యంలో ప్రకాశం, బాపట్ల జిల్లాల స్థాయిలో మత్స్యకారులకు వాలీబాల్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు ఎస్సై సుధాకర్‌బాబు, మెరైన్ ఎస్సై పి.సుబ్బారావు తెలిపారు. కోస్టల్ సెక్యూరిటీ పోలీస్ డీఐజీ గోపీనాథ్ జెట్టి, అడిషనల్ ఎస్పీ జీబీఆర్ మధుసూదన్‌రావు, డీఎస్పీ బి.నాగేశ్వరరావు, మెరైన్ సీఐ ఎస్.సాంబశివరావు ఆదేశాలు మేరకు టోర్నమెంట్ నిర్వహిస్తామన్నారు. మెరైన్ స్టేషన్ గ్రౌండ్‌లో సోమవారం ఎస్సైలు సుధాకర్‌బాబు, సుబ్బారావు రిబ్బన్ కట్ చేసి పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బాపట్ల, ప్రకాశం పరిధిలో 37 గ్రామాలు ఉన్నాయని, ఈ గ్రామాల మత్స్యకారులు పోటీల్లో పాల్గొంటారని చెప్పారు. ఎస్సై రాజేష్, మెరైన్ సిబ్బంది పాల్గొన్నారు.



వాలీబాల్ టోర్నమెంట్‌ను ప్రారంభిస్తున్న సుధాకర్‌బాబు, సుబ్బారావు

దత్తాత్రేయ స్వామికి లక్ష మల్లెల పూజ



లాయర్‌పేట షిర్డీ సాయిబాబా మందిరంలో ప్రత్యేక అలంకరణలో దత్తాత్రేయ స్వామి



నెహ్రూ కాలనీలోని దుర్గా మల్లేశ్వరి దేవస్థానంలో మహాలక్ష్మీదేవి అలంకరణలో అమ్మవారు

ఒంగోలు మెట్రో: వైశాఖ పౌర్ణమిని పురస్కరించుకొని జిల్లా వ్యాప్తంగా వివిధ ఆలయాల్లో సోమవారం ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. ఒంగోలు గంటాపాలెం పార్వతమ్మ గుడి, బాలాజీరావు పేటలోని కనకదుర్గమ్మ దేవస్థానం, సంతపేట షిరిడీ సాయిబాబా మందిరం, నాగలక్ష్మి అమ్మవారికి, కేశవస్వామి పేట విజయదుర్గాదేవి ఆలయం, కొత్తపట్నం బస్టాండ్ నల్లూరి నర్సింగ్ హోమ్ వద్ద మహాలక్ష్మి దేవస్థానం, మంగమూరు డొంక గాయత్రి మందిరం, సమతా నగర్ సాగర్ కాలవ వద్ద దుర్గా మల్లేశ్వరి దేవస్థానం, కేశవ స్వామిపేటలోని లలిత ఆశ్రమం, గద్దలగుంట మహాకాళి మహాలక్ష్మి, మహా సరస్వతి దేవస్థానం, లాయర్ పేట షిరిడీ సాయిబాబా మందిరంలో, రాజరాజేశ్వరి అమ్మవారికి అర్చకులు ప్రత్యేక పూజలు చేశారు.